TGTEL/26/A5513

వార్తా దీపిక

ప్రచురణ :సంగారెడ్డి | సంపుటి : 01 | సంచిక: 90 | 10 శనివారం అక్టోబర్ 2026 | వెల: 02 | పేజీలు:04

జీవితాన్ని ధారపోసిన గొప్ప నాయకుడు కాన్సీరామ్

ఆసిఫాబాద్,అక్టోబర్ 09,వార్తా దీపిక న్యూస్

భారతదేశంలో అణగారిన వర్గాల సామాజిక మార్పు, రాజకీయ చైతన్యం కోసం జీవితాన్ని ధారపోసిన గొప్ప నాయకుడు కాన్సీరామ్ అని ఎస్సీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ అశోక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో నిర్వహించిన ఆయన 20వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. బహుజనులను పాలకులుగా మార్చడమే ధ్యేయంగా పనిచేసిన ఆయనను ప్రజలు “బహుజన నాయక్”, “మాన్యవర్” అని గౌరవంగా పిలుచుకుంటారని తెలిపారు. బాబాసాహెబ్ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలు, సిద్ధాంతాల పట్ల ఆకర్షితుడై ప్రభుత్వ ఉద్యోగాన్ని వదిలి దళిత, వెనుకబడిన వర్గాలు, మైనార్టీల హక్కుల సాధన కోసం కీలక సంస్థలను స్థాపించారని పేర్కొన్నారు.



అర్ధరాత్రి బర్త్‌డే వేడుకలా? జాగ్రత్త.. సజ్జనార్ హెచ్చరిక!

- ట్యాంక్‌బండ్, చెరువులు, పార్కుల వద్ద కేక్ కటింగ్‌లు చేయొద్దని సూచన
- ట్యాంక్‌బండ్ ప్రమాదంలో చిన్నారి, ఆమె బంధువు మృతి
- రోడ్లపై వేగంగా వెళ్లే వాహనాలతో ప్రమాదం పొంచి ఉందని హెచ్చరిక
- ఇళ్లలో లేదా సురక్షిత ప్రదేశాల్లోనే పుట్టిన రోజు వేడుకలు చేసుకోవాలని సూచన
- ట్యాంక్‌బండ్‌పై వేడుకలు నిషేధించినట్లు తెలిపిన పోలీస్ కమిషనర్

అర్ధరాత్రి వేళ రోడ్లపై పుట్టినరోజు వేడుకలు నిర్వహిస్తూ ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ నగరవా సులకు విజ్ఞప్తి చేశారు. ట్యాంక్ బండ్ తో పాటు నగరంలోని ప్రధాన రహ దారులు, చెరువులు, పార్కుల వద్ద అర్ధ రాత్రి కేక్ కటింగ్‌లు చేయొద్దని స్పష్టం చేశారు.

2లో

లంచం కేసులో పినరయి విజయన్‌కు షాక్.. ఎఫ్ఐఆర్ నమోదుకు హైకోర్టు ఆదేశం

- కుమార్తె వీణా, మాజీ మంత్రి రియాజ్‌పైనా కేసు నమోదు చేయాలని సూచన
- సీఎంఆర్ఎల్ నుంచి రూ.2.78 కోట్ల చెల్లింపులపై ఆరోపణలు
- ఎక్సాలోజిక్ సొల్యూషన్స్‌కు చెల్లింపులపై ఈడీ దర్యాప్తు
- దుబాయ్ నిధుల బదిలీలకు సంబంధించిన నోట్లు స్వాధీనం చేసుకున్న ఈడీ
- ఆరోపణలను ఖండించిన మహమ్మద్ రియాజ్



సీజేపీ నిరసన.. ఢిల్లీలో 57 మెట్రో స్టేషన్ల మూసివేత:

సుప్రీంకోర్టు ఏమన్నదంటే?

- సీజేపీ నిరసనల నేపథ్యంలో ఢిల్లీలో కఠిన ఆంక్షలు
- మెట్రో, రైళ్లను నిలిపివేయడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం
- ఈగను చంపడానికి సుత్తి వాడలేరంటూ కేంద్రానికి చురక
- ప్రయాణికుల ఇబ్బందులను పరిగణనలోకి తీసుకోవాలని సూచనద

ఢిల్లీలో కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) తలపెట్టిన నిరసనల నేపథ్యంలో మెట్రో, రైలు సర్వీసులపై విధించిన కఠిన ఆంక్షల పట్ల సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. “ఈగను చంపడానికి సుత్తిని ఉపయోగించలేరు కదా” అంటూ ధర్మాసనం ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించింది. నిరసనల సాకుతో ప్రజా రవాణాను పూర్తిగా స్తంభింపజేయడం సరైన చర్య కాదని స్పష్టం చేస్తూ, ఈ ఆంక్షలను తక్షణమే పునఃసమీక్షించాలని ఆదేశించింది.సీపీఎం ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపిస్తూ, “అన్ని రైళ్లను రద్దు చేశారు, మెట్రో స్టేషన్లను మూసివేశారు. ...మిగతా 2 లో...

పేరుమార్పు తీర్మానానికి యోగి మంత్రివర్గం

ఆమోదం...

- నోయిడా విమానాశ్రయానికి మోదీ పేరు.. యోగి సర్కారు కీలక నిర్ణయం!
- మోదీ 25 ఏళ్ల ప్రజా జీవితం పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్ణయం
- మోదీకి రాష్ట్రంతో ప్రత్యేక అనుబంధం ఉందన్న యోగి
- విమానాశ్రయం తొలి దశను మార్చిలో ప్రారంభించిన ప్రధాని మోదీ
- తొలి దశలో ఏడాదికి 1.2 కోట్ల మంది ప్రయాణికులకు సేవలు

ఉత్తర్‌ప్రదేశ్‌లోని నోయిడాలో ఉన్న జెవార్ అంతర్జాతీయ విమానాశ్రయం పేరును మార్చాలని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం నిర్ణయించింది. ఇకపై ఈ విమానాశ్రయాన్ని ‘నరేంద్ర మోదీ అంతర్జాతీయ విమానా శ్రయం’గా పిలవనున్నారు. ప్రధాని మోదీ ప్రజా సేవలో 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ముఖ్య మంత్రి యోగి ఆదిత్యనాథ్ వెల్లడి ంచారు. ఈ మేరకు రాష్ట్ర మంత్రివర్గం తీర్మానాన్ని ఆమోదించిందని తెలిపారు.

...మిగతా 2 లో...



విజయవాడకు విచ్చేస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

- దసరా ఉత్సవాల్లో భాగంగా ఇంద్రకీలాద్రికి రానున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- అక్టోబర్ 16న అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్న సీఎం చంద్రబాబు
- పది రోజుల పాటు రూ.100, రూ.300, రూ.500 దర్శన టికెట్లు రద్దు

విజయవాడ ఇంద్రకీలాద్రిపై జరగనున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పాల్గొననున్నారు. అక్టోబర్ 14వ తేదీన ఆమె దుర్గమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయనున్నారు. అక్టోబర్ 11 నుంచి 20వ తేదీ వరకు పది రోజుల పాటు ఈ ఉత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. అక్టోబర్ 16న మూలా నక్షత్రం రోజున ఆయన రాష్ట్ర ప్రభుత్వం తరఫున కనకదుర్గమ్మకు పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. ఈ ఉత్సవాలకు సుమారు 20 లక్షల నుంచి 25 లక్షల మంది భక్తులు వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఉత్సవాలు జరిగే పది రోజుల పాటు రూ.100, రూ.300, రూ.500 ధర గల దర్శన టికెట్లను పూర్తిగా రద్దు చేసింది. కేవలం ఉచిత దర్శనంతో పాటు, త్వరితగతిన దర్శనం కోరుకునే వారి కోసం రూ.1000 ప్రత్యేక శీఘ్రదర్శనం టికెట్‌ను మాత్రమే అందుబాటులో ఉంచింది. ఈ టికెట్లను ‘మన మిత్ర’ వాట్సాప్ సేవ ద్వారా పొందవచ్చని అధికారులు తెలిపారు. సామాన్య భక్తులకు ఇబ్బంది లేకుండా దర్శనం కల్పించేందుకు ప్రాధాన్యత ఇస్తున్నామని, ఉదయం 6 నుంచి 8 గంటల వరకు మాత్రమే ప్రోటోకాల్, వీఐపీ దర్శనాలకు సమయం కేటాయించినట్లు ఆలయ ఈవో వి.కె. శీనా నాయక్ తెలిపారు. రద్దీని బట్టి సాయంత్రం వేళ కూడా వీఐపీ దర్శనాలకు మరో స్లాట్ కేటాయించే అవకాశం ఉందని వివరించారు. భక్తుల కోసం భారీ క్యూ కాంప్లెక్స్‌లు, ఇతర మౌలిక సదుపాయాలను సిద్ధం చేశారు.

అన్ని అపాయింట్‌మెంట్లు రద్దు చేసుకున్న అమిత్ షా.. భద్రతా వలయంలో ఢిల్లీ!

- సీఈసీకి వ్యతిరేకంగా ప్రతిపక్షాల భారీ నిరసనలకు పిలుపు
- ఢిల్లీలో 20 వేల మంది బలగాలతో కఠిన భద్రతా ఏర్పాట్లు
- 57 మెట్రో స్టేషన్ల మూసివేయాలన్న పోలీసులు.. పలు రైళ్ల సర్వీసులు రద్దు
- జంతర్ మంతర్ వద్ద నిరసనకు పోలీసుల అనుమతి నిరాకరణ
- పరిస్థితిపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఉన్నతస్థాయి సమీక్షలు

ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా కాక్రోచ్ జనతా పార్టీ, ప్రతిపక్ష ఇండియా కూటమి తలపెట్టిన భారీ నిరసనల నేపథ్యంలో దేశ రాజధాని ఢిల్లీ కట్టుదిట్టమైన భద్రతా వలయంలోకి వెళ్లింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. 20,000 మందికి పైగా పోలీసులు, పారామిలిటరీ బలగాలను మోహరించి, దేశ రాజధానిలో భారీ భద్రతా ఏర్పాట్లు చేసింది.పరిస్థితి తీవ్రత దృష్ట్యా కేంద్ర హోంమంత్రి అమిత్ షా తన అధికారిక పర్యటనలు, అపాయింట్‌మెంట్లు రద్దు చేసుకున్నారు. గత రెండు రోజులుగా ఆయన ఉన్నతాధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ, భద్రతా చర్యలను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. మరోవైపు, ఈరోజు జంతర్ మంతర్ వద్ద తలపెట్టిన నిరసన ప్రదర్శనకు పోలీసులు అనుమతి నిరాకరించారు.భద్రతా చర్యల్లో భాగంగా, ఢిల్లీలోని 57 మెట్రో స్టేషన్లను రెండు రోజుల పాటు మూసివేయాలని పోలీసులు మెట్రో అధికారులను కోరారు. అలాగే, న్యూఢిల్లీ, హజ్రత్ నిజాముద్దీన్ స్టేషన్లకు వచ్చే పలు రైళ్లను ఈరోజు రద్దు చేస్తున్నట్లు రైల్వే శాఖ ప్రకటించింది. జంతర్ మంతర్ పరిసరాల్లో సీసీటీవీలు, ఫేషియల్ రికగ్నిషన్ కెమెరాలతో నిఘాను కట్టుదిట్టం చేశారు. ఇదిలా ఉండగా, ఢిల్లీకి వస్తున్న తమ కార్యకర్తలను నాగ్‌పుర్, భోపాల్ వంటి నగరాల్లోనే పోలీసులు అడ్డుకుంటున్నారని సీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు. సోషల్ మీడియా పోస్టులపై కూడా ప్రత్యేక నిఘా పెట్టినట్లు అధికారులు వెల్లడించారు.



‘సర్’ అక్రమాలపై సుప్రీం విచారణ జరపాలి.. సీఈసీ రాజీనామా చేయాలి: కేటీఆర్

- సర్ ప్రక్రియలో భారీ అక్రమాలు జరిగాయన్న కేటీఆర్
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఓట్లు తొలగించారని ఆరోపణ
- సీఈసీకి వ్యతిరేకంగా రేపు హైదరాబాద్‌లో బీఆర్ఎస్ నిరసనద

12



ఫలితాలు వచ్చినప్పుడే ప్రజాస్వామ్యం ఉన్నట్టా?

కాంగ్రెస్ పార్టీకి, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి ప్రజా తీర్పును గౌరవించడం అలవాటు లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. రాహుల్ గాంధీ పనితీరులో ఒక వింత, ప్రమాదకరమైన ధోరణి కనిపిస్తోందని ఆయన ఆరోపించారు. వారికి అనుకూలంగా ఫలితాలు వచ్చినప్పుడే ప్రజాస్వామ్యం ఉన్నట్టా? అని ప్రశ్నించారు. ఫలితాలు వ్యతిరేకంగా వస్తే రాజ్యాంగ సంస్థలపై విష ప్రచారం చేస్తారా? అని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ తన రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా పనిచేయనప్పుడల్లా ఎన్నికల సంఘం, కాగ్, న్యాయవ్యవస్థ, పార్లమెంట్ వంటి రాజ్యాంగ సంస్థల విశ్వసనీయతను దెబ్బతీయడం అలవాటుగా మార్చుకుందని ఆయన ఆరోపించారు. ప్రజాతీర్పు వ్యతిరేకంగా వచ్చినప్పుడు, రాజ్యాంగ సంస్థలు అవినీతిమయమయ్యాయని కాంగ్రెస్ నేతలు ఆరోపణలకు దిగుతున్నారని కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఈ కీలకమైన సంస్థలపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని దెబ్బతీసే లక్ష్యంతోనే కాంగ్రెస్ ఇలాంటి ప్రచారాలు చేస్తోందని ఆయన విమర్శించారు.

జీఓ 59పై మంత్రి పొంగులేటి ప్రకటన..

నెలలోగా దరఖాస్తులు క్లియర్...



తెలంగాణలో జీఓ 59 కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారంపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 500 చదరపు గజాల లోపు ఉన్న ప్లాట్లకు సంబంధించిన దరఖా స్తులను నెల రోజుల్లోగా పరిష్కరిస్తామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన 22-ఏ సమస్యల పరిష్కార హామీ అమలులో ఇది మరో కీలక ముందడుగు అని అన్నారు. ...మిగతా 2 లో...

ప్రజల విశ్వాసాన్ని ఈసీ కోల్పోతోంది: హరీశ్ రావు

- అధికారంలో ఉన్నవారికి ఈసీ రక్షణ కవచం కాదన్న హరీశ్
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్
- అన్నిటికన్నా ప్రజాస్వామ్యం గొప్పదని వ్యాఖ్య

TGTEL/26/A5513
వార్త దీపిక

మంత్రులకు ఆహ్వానం.

కమాన్ పూర్ వార్తా దీపిక న్యూస్ అక్టోబర్ 9.

కమాన్ పూర్ మండల కేంద్రంలోని సుభాష్ నగర్ లో సుభాష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసే దుర్గామాత నవరాత్రి ఉత్సవాలకు హాజరుకావాలని పోతుల కుమార్ ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రాన్ని మంత్రి శ్రీధర్ బాబుకు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్కు, మాజీ ఎమ్మెల్యే శ్రీధర్ బాబులకు ఆహ్వాన పత్రాలను అందజేశారు. ఈ నెల 11 నుండి కమాన్ పూర్ మండల కేంద్రంలోని సుభాష్ నగర్ వాటర్ ట్యాంక్ వద్ద ఏర్పాటు చేసే దుర్గామాత నవరాత్రి ఉత్సవాలకు హాజరుకావాలని కోరుతూ హైదరాబాద్లో ఆహ్వాన పత్రాలను అందజేశారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ మల్యాల రామ్ చంద్రం గౌడ్, గట్టు ఆకాష్,పెండ్యాల అజయ్, నల్లవెల్లి ఈశ్వర్ వెంగలి అవినాష్ గౌడ్ అఖిల్ తదితరులు ఉన్నారు.



అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఘనంగా బతుకమ్మ, దాండియా ఉత్సవాలు

కరీంనగర్ అక్టోబర్ 09 వార్తా దీపిక న్యూస్

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆత్మగౌరవానికి బతుకమ్మ పండుగ ప్రతీక అని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో నిర్వహించిన ముందస్తు బతుకమ్మ, దాండియా ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ ప్రకృతి ఆరాధనకు, పూల ప్రాముఖ్యతకు, పర్యావరణ పరిరక్షణకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. దాండియా నృత్యం స్నేహభావాన్ని పెంపొందించి, సామాజిక ఐక్యతను బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు. విద్యార్థినులు రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి, బతుకమ్మ పాటలు పాడుతూ, దాండియా నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సూర్యనగర్‌లో చెత్త తొలగింపు.. రోడ్డు వెడల్పు

కరీంనగర్ అక్టోబర్ 09వార్తా దీపిక న్యూస్

సీతారాంపూర్ 23వ డివిజన్ పరిధిలోని సూర్యనగర్ 4/లో శుభం గార్డెన్ కింద రోడ్డుపక్కన పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని కార్పొరేటర్ గుమ్మడి రాజ్ కుమార్ తొలగింపజేసి, రోడ్డును వెడల్పు చేయించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పరిశుభ్రమైన పరిసరాలు, సౌకర్యవంతమైన రహదారులు కల్పించడమే తన లక్ష్యమని ఆయన తెలిపారు. మాటలకే పరిమితం కాకుండా పనులతో మార్పు చూపిస్తూ ప్రజాసేవకు కట్టుబడి ఉంటానని పేర్కొన్నారు.



రెండు రోజుల పాటు పత్తి మార్కెట్ యార్డుకు సెలవు..

మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి సప్న సధానందం..

జమ్మికుంట,వార్తా దీపిక న్యూస్ అక్టోబర్ 09...

సమస్త రైతు సోదరులకు, అడ్డి, పత్తి ఖరీదు వ్యాపారస్తులకు, గుమస్తాలకు, హమాలీ, దడవాయి, కార్మిక సోదరులకు, ట్రాక్టర్, ట్రాలీ డ్రైవర్లకు జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ శ్రీమతి స్వప్న సదానందం ఒక ప్రకటనలో తెలుపుతూ, తేదీ 10-10-26 శనివారం రోజున అమావాస్య సందర్భంగా మార్కెట్కు సెలవు తేదీ 11-10-26 ఆదివారం రోజున సాధారణ సెలవు, మార్కెట్ యార్డుకు రెండు రోజుల సెలవు ఉన్నందున వారి ఉత్పత్తులను మార్కెట్ యార్డ్ కు తీసుకురావద్దని తిరిగి 12 10 26 సోమవారం రోజున మార్కెట్ పునప్రారంభం అయి కొనుగోలు జరుగుతుందని రైతు సోదరులు గమనించి రైతులు ఎవరు కూడా ఇబ్బందులు కాకూడదని ముందస్తు ప్రకటనగా విలేకరుల సమావేశంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సధానందం తెలిపారు..



లంచం కేసులో పినరయి విజయన్‌కు షాక్..

ఎఫ్ఐఆర్ నమోదుకు హైకోర్టు ఆదేశం

మొదటిపేజీ తరువాయి

కేరళం మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కు హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. లంచం ఆరోపణలకు సంబంధించిన కేసులో ఆయనతో పాటు కుమార్తె వీణా టీ, ఆమె భర్త, మాజీ మంత్రి పీఏ మహమ్మద్ రియాజ్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కేరళం హైకోర్టు ఆదేశించింది. 'కొచ్చిన్ మినరల్స్ అండ్ రూటైల్ లిమిటెడ్' (సీఎంఆర్ఎల్) సంస్థకు సంబంధించిన ఆరోపణలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సమర్పించిన నివేదిక ఆధారంగా ఈ పరిణామం చోటుచేసుకుంది.జస్టిస్ ఏ.బదరుద్దీన్ ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. న్యాయవాది కేఎం షాజహాన్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం.. ఆరోపణలపై ప్రాథమిక విచారణతో సరిపెట్టకుండా ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరిన అభ్యర్థనను అంగీకరించింది.ఈడీ నివేదిక ప్రకారం.. కేరళంకు చెందిన సీఎంఆర్ఎల్ సంస్థ వీణా టీకి చెందిన ఎక్సాలోజిక్ సొల్యూషన్స్ కంపెనీకి రూ.2.78 కోట్లను చెల్లించింది. ఐటీ కన్సల్టెన్సీ సేవలకు చెల్లింపులుగా చూపించిన ఈ మొత్తాలు మోసపూరిత చెల్లింపులని ఈడీ ఆరోపించింది. జూన్‌లో తిరువనంతపురంలో వీణా నివసిస్తున్న అద్దె ఇంట్లో సోదాలు నిర్వహించిన ఈడీ.. అనంతరం ఆమెను ప్రశ్నించింది.ఆగస్టులో విడుదల చేసిన ప్రకటనలో, వీణాకు సంబంధించిన సోదాల సమయంలో దుబాయ్‌కు నిధుల బదిలీల వివరాలున్న కొన్ని చేతిరాత నోట్లను స్వాధీనం చేసుకున్నట్లు ఈడీ తెలిపింది.అయితే, ఈ ఆరోపణలను మహమ్మద్ రియాజ్ ఖండించారు. తనపై వచ్చిన ఆరోపణలు కల్పితమని తెలిపారు. తన ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే చేస్తున్నారని గత నెలలో పేర్కొన్నారు. ఈడీ కేసును న్యాయపరంగా, రాజకీయంగా ఎదుర్కొంటామని చెప్పారు. ఈడీ విచారణలో వీణా ఆరోపణలను అంగీకరించారంటూ వచ్చిన వార్తలను కూడా ఆయన తోసిపుచ్చారు. అవి పూర్తిగా అబద్ధమని వ్యాఖ్యానించారు.

'సర్' అక్రమాలపై సుప్రీం విచారణ జరపాలి..

సీఈసీ రాజీనామా చేయాలి: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

జరిగిన అక్రమాలపై తీవ్ర స్థాయిలో స్పందించారు. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు సుమోటోగా విచారణ చేపట్టి, సిట్టింగ్ జడ్జితో స్వతంత్ర దర్యాప్తు జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. అదే సమయంలో, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని కోరారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా కేటీఆర్ ఒక ప్రకటన విడుదల చేశారు. భారత రాజ్యాంగానికి మించింది ఏదీ లేదని, ఏ ఒక్క భారత పౌరుడి ఓటు హక్కును హరించలేరని ఆయన స్పష్టం చేశారు. ఒక వ్యక్తిని కాపాడటం కోసం 140 కోట్ల మంది భారతీయుల హక్కులను ఎలా కాలరాస్తారని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యానికి మూలస్తంభమైన ఓటు హక్కును బలహీనపరిచే కుట్రలపై న్యాయవ్యవస్థ జోక్యం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ూ×= ప్రక్రియలో భాగంగా, ముఖ్యంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో భారీ ఎత్తున ఓటర్ల పేర్లను తొలగించారని ఆయన ఆరోపించారు. మరోవైపు, రేపు హైదరాబాద్‌లోని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు బీఆర్ఎస్ పార్టీ ప్రకటించింది. ఈ ఆందోళనలను భవిష్యత్తులో ఢిల్లీకి కూడా విస్తరిస్తామని పార్టీ వర్గాలు తెలిపాయి.

నెలలోగా దరఖాస్తులు క్లియర్...

మొదటిపేజీ తరువాయి

ఈ మేరకు పెండింగ్ దరఖాస్తులను పరిశీలించాలని ఆదేశిస్తూ ప్రభుత్వం మెమో నెం. 48030 జారీ చేసిందని మంత్రి వివరించారు. "జీఓ 59 అమలులో ఎలాంటి అక్రమాలకు తావులేదు. నిబంధనల ప్రకారమే నిర్ణయాలు ఉంటాయి" అని ఆయన హామీ ఇచ్చారు. గతంలో జారీ చేసిన కన్వేయన్స్ డీడ్‌లపై కూడా సమగ్ర సమీక్ష నిర్వహిస్తామని పొంగులేటి వెల్లడించారు.సీఎం హామీ ఇచ్చిన 24 గంటల్లోనే 22-ఏ సమస్యలపై ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేశామని... 10 నుంచి 12 రకాల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. జీఓ 118, జీఓ 76లకు అనుగుణంగా స్పష్టమైన మెమోలు జారీ చేసినట్లు తెలిపారు. అలాగే జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, డీటీసీపీ వంటి సంస్థల నుంచి ముందస్తు అనుమతులు పొంది 22-ఏ జాబితాలో ఉన్న ఇళ్లు, ప్లాట్లు, ఫ్లాట్ల రిజిస్ట్రేషన్లకు కూడా అనుమతి ఇస్తున్నట్లు మంత్రి పొంగులేటి ప్రకటించారు.

కురుమ యువసేన యూత్‌కు టీషర్టుల పంపిణీ:సర్పంచ్ మోహిజ్:

రామడుగు: వార్తా దీపిక న్యూస్

రామడుగు మండల కేంద్రంలో దుర్గామాత నవరాత్రుల ఉత్సవాలలో సందర్భంగా రామడుగు గ్రామ సర్పంచ్ మహమ్మద్ మోహిజ్ కురుమ యువసేన యూత్ సభ్యులకు శుక్రవారం టీ షర్టులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కురుమ యువసేన యూత్ సభ్యులు సర్పంచ్ మోహిజ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ముమ్ముందు కూడా ఇదే విధంగా సహాయ సహకారాలు అందించాలని మన గ్రామ సర్పంచ్ మహమ్మద్ మోహిజ్ వారి కుటుంబ సభ్యుల పై దుర్గామాత ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు కురుమ యువసేన యూత్ సభ్యులు పేర్కొన్నారు.



పేరుమార్పు తీర్మానానికి యోగి మంత్రివర్గం ఆమోదం...

మొదటిపేజీ తరువాయి

శుక్రవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో మొత్తం 39 ప్రతిపాదనలకు ఆమోదం లభించింది. అనంతరం మీడియాతో మాట్లాడిన యోగి.. దేశ, రాష్ట్ర అభివృద్ధిలో మోదీ 25 ఏళ్ల ప్రజా సేవ కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌తో ప్రధానికి ప్రత్యేక అనుబంధం ఉందని, వారణాసి నుంచి ఎంపీగా ఎన్నికైన ఆయన నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు సాగుతోందని చెప్పారు. 2017కు ముందు రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు అంతంతమాత్రంగానే ఉండేవని యోగి పేర్కొన్నారు. ప్రస్తుతం ఎక్స్‌ప్రెస్‌వేలు, జాతీయ రహదారులు, మెట్రో, రీజినల్ ర్యాపిడ్ ట్రాన్సిట్ వ్యవస్థలతో రవాణా సౌకర్యాలు గణనీయంగా మెరుగయ్యాయని తెలిపారు. అయోధ్య రామమందిర నిర్మాణం, కాశీ విశ్వనాథ్ కారిడార్ అభివృద్ధి వంటి కార్యక్రమాలను కూడా ప్రస్తావించారు.జెవార్‌లో నిర్మిస్తున్న నోయిడా విమానాశ్రయం ఉత్తర్‌ప్రదేశ్‌కు అందించిన గొప్ప బహుమతిగా యోగి అభివర్ణించారు. ఇది భవిష్యత్తులో దేశంలోనే కీలక విమానయాన కేంద్రంగా ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ విమానాశ్రయం తొలి దశను ప్రధాని మోదీ ఈ ఏడాది మార్చిలో ప్రారంభించారు. మొదటి దశలో ఏడాదికి సుమారు 1.2 కోట్ల మంది ప్రయాణికులకు సేవలందించే సామర్థ్యం ఉండనుంది. నాలుగు దశల నిర్మాణం పూర్తయితే ఆసియాలోనే అతిపెద్ద విమానాశ్రయాల్లో ఒకటిగా నిలవనుంది.

సీజేపీ నిరసన.. ఢిల్లీలో 57 మెట్రో స్టేషన్ల మూసివేత: సుప్రీంకోర్టు ఏమన్నదంటే?

మొదటిపేజీ తరువాయి

ఇది శాంతియుత నిరసన అయినప్పటికీ, ప్రజలు ఎక్కడికీ వెళ్లలేని పరిస్థితిని కల్పించారు. అసలు దేశంలో ఏం జరుగుతోంది?" అని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ వాదనలతో ఏకీభవించిన న్యాయస్థానం, ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఆందోళన వ్యక్తం చేసింది. "యువకులు, వృద్ధులు నిత్యం ప్రయాణిస్తుంటారు. గుర్గావ్, నోయిడా వంటి ప్రాంతాల నుంచి వేలాది మంది జీవనోపాధి కోసం ఢిల్లీకి వస్తుంటారు. అందరికీ సొంత వాహనాలు ఉండవు కాబట్టి, వారి ప్రయోజనాల గురించి ఆలోచించాలి" అని సీజేఐ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు. నియంత్రణకు, పూర్తిగా నిలిపివేయడానికి మధ్య వ్యత్యాసం ఉంటుందని కోర్టు గుర్తుచేసింది.భద్రతా చర్యలు తీసుకునే హక్కు అధికారులకు ఉన్నప్పటికీ, దాని కోసం ప్రజలకు రవాణా సౌకర్యం లేకుండా చేయడం తగదని స్పష్టం చేసింది. కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదిస్తూ, గత జులైలో జరిగిన సీజేపీ నిరసనల సందర్భంగా చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలను ప్రస్తావించారు. అయితే, ప్రభుత్వంతో చర్చించి తగిన రీతిలో చర్యలు తీసుకుంటామని ఆయన కోర్టుకు హామీ ఇచ్చారు. శనివారం జరగనున్న నిరసనల దృష్ట్యా ఢిల్లీలోని 57 మెట్రో స్టేషన్లను మూసివేయడంతో పాటు పలు రైళ్లను రద్దు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. అయితే, సుప్రీంకోర్టు జోక్యంతో మెట్రో రైళ్ల ఫ్రీక్వెన్సీని తగ్గించవచ్చని, కానీ సేవలను పూర్తిగా నిలిపివేయవద్దని ఆదేశించింది. రహదారుల మూసివేత నిర్ణయాన్ని కూడా పునఃసమీక్షించాలని సూచించింది.

నేటి రాత్రి నుంచి మెట్రో స్టేషన్ల మూసివేత

కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) తలపెట్టిన నిరసన కార్యక్రమం నేపథ్యంలో దేశ రాజధాని ఢిల్లీలో కఠిన భద్రతా ఆంక్షలు విధించారు. శనివారం జంతర్ మంతర్ వద్ద జరగనున్న ఆందోళన దృష్ట్యా, నేటి రాత్రి 9 గంటల నుంచి 57 మెట్రో స్టేషన్లలో ప్రవేశ, నిష్క్రమణ ద్వారాలను మూసివేయనున్నట్లు ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ ప్రకటించింది. తదుపరి ఆదేశాలు వచ్చేవరకు ఈ ఆంక్షలు కొనసాగుతాయని స్పష్టం చేసింది.ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సీజేపీ ఈ నిరసనకు పిలుపునిచ్చింది. ఓటర్ల జాబితా సవరణలో అవకతవకలు జరిగాయని, "ఓట్ల దొంగతనం" జరిగిందని ఆ పార్టీ ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలో నిరసనకారులు పెద్ద సంఖ్యలో సున్నిత ప్రాంతాలకు చేరుకునే అవకాశం ఉందని ఢిల్లీ పోలీసులు భావిస్తున్నారు. భద్రతా కారణాల దృష్ట్యా మెట్రో స్టేషన్లను మూసివేయాలని, అవసరమైతే రైళ్ల ఫ్రీక్వెన్సీని తగ్గించాలని పోలీసు శాఖ డీఎంఆర్సీని కోరింది.పోలీసుల అభ్యర్థన మేరకు డీఎంఆర్సీ ఈ నిర్ణయం తీసుకుంది. రాజీవ్ చౌక్, సెంట్రల్ సెక్రటేరియట్, పటేల్ చౌక్, జన్‌పథ్, న్యూఢిల్లీ, మండీ హౌస్, ఐటీఓ, సుప్రీం కోర్ట్, కశ్మీరీ గేట్, కరోల్ బాగ్, హౌజ్ ఖాస్, లాజ్‌పత్ నగర్, షాహదరా, రిఠాలా, రోహిణి వంటి కీలక స్టేషన్లతో పాటు మొత్తం 57 స్టేషన్లలో ఈ ఆంక్షలు అమలులో ఉంటాయి. అయితే, న్యూఢిల్లీ మెట్రో స్టేషన్ మినహా మిగతా స్టేషన్లలో ఇంటర్‌ఛేంజ్ సౌకర్యం అందుబాటులో ఉంటుందని అధికారులు వెల్లడించారు.

అర్ధరాత్రి బర్త్‌డే వేడుకలా? జాగ్రత్త.. సజ్జనార్ హెచ్చరిక!

మొదటిపేజీ తరువాయి

సరదా కోసం చేసే చిన్నపాటి నిర్లక్ష్యం కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.మూడు రోజుల క్రితం అర్ధరాత్రి 2 గంటల సమయంలో ట్యాంక్‌బండ్‌పై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆరేళ్ల చిన్నారి, ఆమె బంధువు ప్రాణాలు కోల్పోయారు. చిన్నారి పుట్టినరోజు వేడుకల సమయంలో ఈ విషాదం చోటుచేసుకుంది. సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. ప్రాణాలు కాపాడేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయిందని సజ్జనార్ తెలిపారు.ఈ ఘటన నేపథ్యంలో ట్యాంక్‌బండ్‌లో ప్రమాదాలు జరిగే ప్రాంతాన్ని ఉన్నతాధికారులతో కలిసి పరిశీలించినట్లు చెప్పారు. ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టామని, సంబంధిత ప్రభుత్వ శాఖలతోనూ సమీక్ష నిర్వహించామని వెల్లడించారు.అర్ధరాత్రి వేళ రోడ్లపై పాదచారుల రాకపోకలు తక్కువగా ఉండటంతో వాహనాలు వేగంగా వెళుతుంటాయని సజ్జనార్ హెచ్చరించారు. అలాంటి సమయంలో చిన్నపిల్లలను వెంటబెట్టుకుని రోడ్ల మధ్యకు రావడం ప్రమాదకరమన్నారు. పుట్టినరోజు వేడుకలు కుటుంబ సభ్యుల మధ్య ఇంట్లో లేదా సురక్షితమైన ప్రదేశాల్లో నిర్వహించుకోవాలని సూచించారు.ట్యాంక్‌బండ్‌పై వేడుకలు నిర్వహించడంపై ఇప్పటికే జీహెచ్ఎంసీ నిషేధాజ్ఞలు ఉన్నాయని గుర్తుచేశారు. పోలీసులు నిరంతరం గస్తీ నిర్వహిస్తూ, వేడుకల కోసం అక్కడికి వచ్చే వారిని వెనక్కి పంపిస్తున్నా, మళ్లీ అర్ధరాత్రి వేడుకలకు వస్తుండటంతో ఇలాంటి ఘటనలు పునరావృతమవుతున్నాయని పేర్కొన్నారు. క్షణికాలపు ఆనందం కోసం విలువైన ప్రాణాలను కోల్పోవద్దని, ఇకపై ట్యాంక్‌బండ్, చెరువులు, బహిరంగ ప్రదేశాల్లో అర్ధరాత్రి వేడుకలు నిర్వహించవద్దని నగరవాసులకు విజ్ఞప్తి చేశారు.

ప్రజల విశ్వాసాన్ని ఈసీ కోల్పోతోంది: హరీశ్ రావు

మొదటిపేజీ తరువాయి

ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘం పనితీరు, నియామకాలపై వస్తున్న ప్రశ్నలతో రాజ్యాంగ పునాదులు బలహీనపడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఓటర్ల జాబితా సవరణలో (సర్) భాగంగా పెద్ద ఎత్తున ఓట్లను తొలగించడం వల్లే ఈసీపై ప్రజలకు నమ్మకం పోతోందన్నారు. "ప్రజాస్వామ్యం అన్నింటికన్నా గొప్పది. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టడంలో విఫలమైతే, అందుకు బాధ్యత వహిస్తూ సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తప్పుకోవాలి" అని హరీశ్ రావు స్పష్టం చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 324, 325, 326 ప్రకారం స్వేచ్ఛాయుతమైన, నిష్పక్షపాతమైన ఎన్నికలు జరగాలని గుర్తుచేశారు.

TGTEL/26/A5513 వార్త దీపిక

అంగరంగ వైభవంగా భవానీ మాత ఊరేగింపు

భక్తుల ఆట, పాట

సంగారెడ్డి, వార్తా దీపిక న్యూస్ :

జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో భవాని మాత ఆగమన్ ఊరేగింపు అంగరంగ వైభవంగా కొనసాగింది. గురువారం బ్రాహ్మణవాడలో శ్రీ దుర్గాభవాని యాత అసోసియేషన్ సభ్యులు రా రాకేష్ గౌడ్ ఆధ్వర్యంలో భవాని మాత ఆగమన్ ఊరేగింపును అంగరంగ వైభవంగా నిర్వహించారు. బస్టాండ్ నుంచి బ్రాహ్మణవాడ వరకు అమ్మవారికి ఘన స్వాగతం లభించింది. మల్లికార్జున మంత్రి అప్పాజి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మందిరం వద్ద గంగా శ్రీ దేవి హారతి వైభవంగా జరిగింది. భక్తులు, కౌన్సిలర్ జగన్ తదితరులు కాలనీవాసులు గ్రామస్తులు స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






వేతనాల కోసం మున్సిపల్ కార్మికుల ధర్నా

తాండూర్: వార్తా దీపిక :

పండుగ సమయంలోనైనా వేతనాలు అందకపోవడంతో మున్సిపల్ కార్మికులు ఆందోళన బాట పట్టారు, నిరంతరం పనిచేసిన జీతాల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది అని ఆవేదన వ్యక్తం చేశారు.వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం తెల్లవారుజాము నుంచి తాండూర్ పాత మున్సిపల్ కార్యాలయం వద్ద బైఠాయించి నిరసన తెలిపారు. ఒకటవ తేదీ తరువాత వేతనాలు చెల్లించాలని అధికారులను కోరుతున్న స్పందించలేదని కార్మికులు ఆరోపిస్తున్నారు . పండుగ వేళా కుటుంబ ఖర్చులు నిత్యావసాలకు కొనుగోలు కు డబ్బులు లేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వాపోయారు. విధులకు క్రమం తప్పకుండా హాజరవుతున్న వేతనాల కోసం ఆందోళన చేయాల్సి రావడం బాధాకరమని అన్నారు.అదేవిధంగా తమ వేతనాలు చెల్లింపు తో పాటు తమరితో కలిసి పనిచేస్తున్న మరో అయిదుగురు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు గత కొన్నేళ్లుగా వారి తోను పనులు చేయించుకుంటున్నారని అయినప్పటికీ వారికి వేతనాలు అందడం లేదని ఆరోపించారు. కార్మికుల ధర్నా విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ల నిరజబాల్ రెడ్డి అక్కడికి చేరుకొని వారితో చర్చించారు వేతనాల చెల్లింపులో



ఎదురవుతున్న సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. తమతో పాటు పనిచేస్తున్న మరో అయిదుగురు వేతనాల సమస్యలు కూడా పరిష్కరిస్తామని భరోసా కల్పించారు చైర్పర్సన్ తో చర్చలు సఫలం కావడంతో కార్మికులు ఆందోళన విరమించి తిరిగి విధుల్లోకి చేరారు. వేతనాల సమస్యకు త్వరితగతిన పరిష్కారం లభిస్తుందని కార్మికులు ఆశాభావం వ్యక్తం చేశారు.

జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యమే లక్ష్యంగా ఉచిత వైద్య శిబిరం

స్మాల్ అండ్ మీడియం న్యూస్‌పేపర్స్ విభాగము, (టీయూడబ్ల్యూజే-ఐజేయూ)

అక్టోబర్ 14న సన్‌రైజ్ హాస్పిటల్‌లో నిర్వహణ

- ఉచిత వైద్య పరీక్షలు,
- వైద్యుల సంప్రదింపులు
- మందుల పంపిణీ

సంగారెడ్డి ప్రతినిధి, 9 అక్టోబర్, వార్తా దీపిక న్యూస్: సమాజంలో ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ, ప్రజల పక్షాన అక్షరాయుధంతో నిరంతరం పోరాడే జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా సంగారెడ్డిలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నారు. స్మాల్ అండ్ మీడియం న్యూస్‌పేపర్స్ విభాగము, తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే-ఐజేయూ) సంగారెడ్డి జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో, సన్‌రైజ్ హాస్పిటల్, రథసారథి తెలుగు దినపత్రిక సహకారంతో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఈ శిబిరంలో జర్నలిస్టులతో పాటు వారి కుటుంబ సభ్యులకు కూడా ఉచితంగా వైద్య సేవలు అందించనున్నారు. అక్టోబర్ 14న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సన్‌రైజ్ హాస్పిటల్ సమీపంలో ఈ వైద్య శిబిరం జరగనుంది. జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరుతున్నారు. జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చొరవ ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా భావించే జర్నలిజం రంగంలో పనిచేసేవారు నిత్యం వార్తల సేకరణ, క్షేత్రస్థాయి పర్యటనలు, రాజకీయ, సామాజిక పరిణామాల పరిశీలన, ప్రజా సమస్యలపై నిరంతర కృషి వంటి బాధ్యతలతో తీరికలేని జీవనాన్ని గడుపుతుంటారు. అనేక సందర్భాల్లో సమయానికి ఆహారం తీసుకోలేకపోవడం, నిద్రకు తగిన సమయం కేటాయించలేకపోవడం, పని ఒత్తిడిని ఎదుర్కోవడం వంటి పరిస్థితులు వారి ఆరోగ్యంపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో జర్నలిస్టులకు వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. విధి నిర్వహణలో నిరంతరం ప్రజల ఆరోగ్యం, భద్రత, సమస్యలపై వార్తలు అందించే జర్నలిస్టులు తమ ఆరోగ్యాన్ని కూడా నిర్లక్ష్యం చేయకూడదనే సందేశాన్ని ఈ కార్యక్రమం అందిస్తోంది. జర్నలిస్టుల కుటుంబ సభ్యులకూ వైద్య సేవలు ఈ శిబిరం కేవలం జర్నలిస్టులకే పరిమితం కాకుండా వారి కుటుంబ సభ్యులకు కూడా ఉపయోగపడేలా రూపొందించారు. జర్నలిస్టుల కుటుంబాల్లోని వారికి అవసరమైన ప్రాథమిక వైద్య పరీక్షలు, సంబంధిత వైద్య నిపుణుల సలహాలు పొందేందుకు ఇది అవకాశం కల్పించనుంది. వృత్తిపరమైన ఒత్తిళ్ల మధ్య కుటుంబ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపడం ఎంతో అవసరం. ఈ నేపథ్యంలో జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు సైతం వైద్య సేవలను అందించడం ద్వారా ఆరోగ్య పరిరక్షణ పట్ల అవగాహన పెంపొందించాలనే లక్ష్యం ఈ కార్యక్రమంలో కనిపిస్తోంది. ఉచిత వైద్య సంప్రదింపులు.. మందుల పంపిణీ వైద్య శిబిరంలో భాగంగా ఉచిత వైద్య సంప్రదింపులతో పాటు ఉచితంగా మందులు అందించనున్నట్లు ప్రచార పోస్టర్‌లో పేర్కొన్నారు. గుండె సంబంధిత సమస్యలు, శ్వాసకోశ వ్యాధులు, ఎముకలు, కీళ్ల సమస్యలు, సాధారణ వైద్య సమస్యలు, మధుమేహం, నరాల సంబంధిత సమస్యలు, స్త్రీల ఆరోగ్య సమస్యలకు సంబంధించి వైద్య నిపుణుల సేవలను అందుబాటులో ఉంచనున్నారు. అలాగే ఈసీజీ (ఈసీజీ), 2డీ ఎకో (2డిసీహెచ్ఓ), ఇతర పాథలాజికల్ ల్యాబ్ పరీక్షలు కూడా శిబిరంలో భాగంగా పేర్కొనబడ్డాయి. అయితే, పరీక్షల అర్హత, అందుబాటు, ఉచితంగా నిర్వహించే పరీక్షల పరిధి తదితర వివరాలను శిబిరానికి హాజరయ్యే ముందు నిర్వాహకులు లేదా ఆసుపత్రి సిబ్బంది వద్ద నిర్ధారించుకోవడం మంచిది. ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించుకోవాలి చాలామంది పని ఒత్తిడి కారణంగా చిన్నచిన్న ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం



చేస్తుంటారు. ముఖ్యంగా రక్తపోటు, మధుమేహం, గుండె సంబంధిత సమస్యలు, శ్వాసకోశ ఇబ్బందులు వంటి సమస్యలను ముందుగానే గుర్తించేందుకు తగిన వైద్య పరీక్షలు చేయించుకోవడం ఉపయోగకరంగా ఉంటుంది. ఈ వైద్య శిబిరాన్ని వినియోగించుకుని తమ ఆరోగ్య స్థితిని తెలుసుకోవడంతో పాటు, అవసరమైన వైద్య సలహాలు తీసుకోవాలని నిర్వాహకులు సూచిస్తున్నారు. ఇప్పటికే వైద్య చికిత్స పొందుతున్నవారు తమ పాత వైద్య నివేదికలు, ప్రస్తుతం వాడుతున్న మందుల వివరాలు వెంట తీసుకెళ్తే వైద్యులకు సమస్యను వివరించడం సులభమవుతుంది. సంఘాలు, ఆసుపత్రి సహకారంతో సేవా కార్యక్రమం స్మాల్ అండ్ మీడియం న్యూస్‌పేపర్స్ విభాగము, టీయూడబ్ల్యూజే-ఐజేయూ సంగారెడ్డి జిల్లా యూనిట్, సన్‌రైజ్ హాస్పిటల్, రథసారథి తెలుగు దినపత్రిక పరస్పర సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించబడుతోంది. జర్నలిస్టుల సంక్షేమం, ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. జర్నలిస్టుల వృత్తిపరమైన సంక్షేమంతో పాటు వారి ఆరోగ్య అవసరాలను గుర్తించి సహాయపడే కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉంది. ఈ



దిశగా సంగారెడ్డిలో ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్య శిబిరం జర్నలిస్టులకు, వారి కుటుంబ సభ్యులకు ఉపయోగపడుతుందని నిర్వాహకులు ఆశిస్తున్నారు. శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు అక్టోబర్ 14న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సన్‌రైజ్ హాస్పిటల్ సమీపంలో జరిగే ఈ శిబిరానికి జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులు హాజరై ఉచిత వైద్య సేవలను వినియోగించుకోవాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేస్తున్నారు. వైద్య పరీక్షల సమయాలు, అవసరమైన ముందస్తు నమోదు, పరీక్షల లభ్యత వంటి వివరాల కోసం సంబంధిత నిర్వాహకులను సంప్రదించాలని సంగారెడ్డి జిల్లా స్మాల్ అండ్ మీడియం న్యూస్‌పేపర్స్ విభాగము అధ్యక్షులు మొహమ్మద్ సిద్ధిఖ్-9160182182, కార్యదర్శి చౌహాన్ ఈశ్వర్-6303622789, టీయూడబ్ల్యూజే-ఐజేయూ సంగారెడ్డి జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నాము. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీయూడబ్ల్యూజే-ఐజేయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఫైసల్, గెస్ట్ ఆఫ్ హానర్ గా జిల్లా అధ్యక్షులు బండారు యాదగిరి (జిల్లా కమిటీ బృందం) హాజరుకానున్నారు.

జహీరాబాద్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన GV షాపింగ్ మాల్‌ను ప్రారంభించిన గౌరవ శాసనసభ్యులు శ్రీ కొనింటి మాణిక్ రావు గారు.

జహీరాబాద్: వార్తా దీపిక న్యూస్ :

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్ రావు గారు మాట్లాడుతూ. వ్యాపార రంగంలో నూతనంగా అడుగుపెడుతున్న వ్యాపారవేత్తలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వ్యాపార సంస్థల అభివృద్ధితో స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు పట్టణ ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. ప్రజలకు నాణ్యమైన వస్తువులను అందిస్తూ, వినియోగదారుల నమ్మకాన్ని పొందుతూ +ఎ షాపింగ్ మాల్ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజి మార్కెట్ చైర్మన్ గుండప్ప, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, కోహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు,ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, కౌన్సిలర్ లు యాకూబ్,అబ్దుల్లా,జాకీర్, గౌస్ గోరి,మహిపాల్ యాదవ్, విశ్వేశ్వర్, ప్రవీణ్, శంకర్ రెడ్డి,పాండు,జాహెద్,రాజు, గ్రామాల సర్పంచ్ లు ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



లైఫ్ లైన్ ఉచిత వైద్య సేవలు - సద్వినియోగం చేసుకోవాలీ

కలెక్టర్ హరిత

అసిఫాబాద్,అక్టోబర్ 09,వార్తా దీపిక న్యూస్:

ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందించే వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు.శుక్రవారం కాగజ్ నగర్ మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ లో లైఫ్ లైన్ రైలులో ఏర్పాటు చేసిన పలు విభాగాలను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంపాక్ట్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీ నుంచి నవంబర్ 4వ తేదీ వరకు కాగజ్ నగర్ రైల్వే స్టేషన్ లో లైఫ్ లైన్ రైలులో వైద్యులు పలు రకాల వైద్య సేవలు, చికిత్సలను ఉచితంగా నిర్వహిస్తారని తెలిపారు.వైద్య పరీక్షలకు వచ్చే వారు ఆధార్ కార్డు తీసుకురావాలని, ఈ ఉచిత సేవలను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సేవలపై విస్తృత ప్రచారం చేపట్టాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ ఇండియా ఫౌండేషన్ సభ్యులు, వైద్యులు, రైల్వే పోలీసులు పాల్గొన్నారు.



ఘనంగా ఇంటర్నేషనల్ బాలిక దినోత్సవం,మరియు బతుకమ్మ సంబరాలు

తాండూరు: వార్తా దీపిక న్యూస్:

తాండూర్ శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో ఈరోజు అంతర్జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకొని బాలికల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో తాండూర్ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి. నిరజబాల్ రెడ్డి గారు పాల్గొని, బాలికల దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ,సమాజంలో బాలిక పాత్ర చాలా ముఖ్యమైనది అని అమ్మాయిలకు ఒక సందర్భంలో చదువుకునే అవకాశం మే చాలా తక్కువ తల్లిదండ్రులు ఆడపిల్ల అనే ఒక ఉద్దేశంతో ఉండడం, వయసు వచ్చినంత వరకు ఎంతో కొంత చదువు చెప్పించి ఒక అయ్యగారి చేతిలో పెట్టి పంపడం వరకే ఆలోచన చేసేది,కానీ ఇప్పుడు చదువు ఉద్యోగం ఉన్నత స్థాయి ఆలోచన చేసే తల్లిదండ్రులు ఉన్నారు. కావున ఇప్పుడు చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించే అవకాశం ఉన్నందున సమాజానికి బాలికల పాత్ర చాలా ముఖ్యమని బాలికలు రేపటి గౌరవ మహిళలుగా ఎదిగి దేశాభివృద్ధికి వారి కుటుంబానికి చక్కటి మార్గదర్శకులుగా ఉండి వాళ్ల కుటుంబాన్ని తీర్చిదిద్దుకునే అవకాశము చదువుకున్న మహిళలకు ఉంటుంది కాబట్టి సమాజంలో మహిళలు బాలికల పాత్ర చాలా ముఖ్యమని సూచించారు ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి గారు ముఖ్య అతిథులు కటకం పద్మజా వీరేందర్ గారు, పాఠశాల ప్రబంధ కార్ని సభ్యులు,ఆచారి, మాతాజీలు పాల్గొన్నారు. తెలంగాణ సాంస్కృతిక సాంప్రదాయాలకు ప్రతిబింబిస్తూ ప్రత్యేక గా నిలిచే బతుకమ్మ సంబరాలను పాఠశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది . అతిధుల సమక్షంలో గౌరమ్మకు పూజ నిర్వహించి ఇట్టి కార్యక్రమంలో మాతాజీలు విద్యార్థినులు బతుకమ్మ సంబరాలలో ఆటపాటలతో ఉత్సాహంగా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



TGTEL/26/A5513 వార్త దీపిక

రాహుల్ గాంధీ కి మద్దతుగా సంగారెడ్డి లో జగ్గారెడ్డి 'సేవ్ అవర్ ఓట్స్' అనే వినూత్న కార్యక్రమం.

జగ్గారెడ్డి ఆధ్వర్యం లో సంగారెడ్డిలో

బ్యాలెట్ బాక్స్ ఉద్యమం

సంగారెడ్డి: ప్రతినిధి వార్తా దీపిక న్యూస్:

ఓటర్ల పేర్లు, బూత్ నంబర్లు, సందేశాలతో బ్యాలెట్ బాక్స్‌లో వినతులు.. ఓటు హక్కు పరిరక్షణ పోరాటానికి సంఘీభావం ఓట్ చోరీకి పాల్పడుతున్న కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి రాహుల్ గాంధీ ని ఇదే విషయం లో రాష్ట్రపతి ని కలిశారు, ఆయనకు మద్దతుగా సంగారెడ్డి నుండి రాష్ట్రపతి కి ఓట్ కార్డు లు పంపిస్తున్నాను ఓటు హక్కు పరిరక్షణ కోసం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి మద్దతుగా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సంగారెడ్డిలో వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించారు. 'సేవ్ అవర్ ఓట్స్' పేరుతో ప్రత్యేకంగా రూపొందించిన బ్యాలెట్ బాక్స్ ద్వారా ప్రజలు తమ సంఘీభావాన్ని తెలియజేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రజలు తమ పేర్లు, పోలింగ్ బూత్ నంబర్లు రాసి, తమ ఓట్లను కాపాడాలని రాహుల్ గాంధీకి విజ్ఞప్తి చేస్తూ సందేశాలను బ్యాలెట్ బాక్స్‌లో వేశారు. ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించేందుకు రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి తాము అండగా ఉన్నామని ఈ సందేశాల ద్వారా తెలియజేశారు. ఓటు హక్కు పరిరక్షణ అనేది కేవలం రాజకీయ నాయకులకు సంబంధించిన అంశం కాదని, ప్రతి పౌరుడి ప్రజాస్వామ్య హక్కులకు సంబంధించిన విషయమని ఈ కార్యక్రమం ద్వారా జగ్గారెడ్డి చాటిచెప్పే ప్రయత్నం చేశారు. ప్రజల నుంచి నేరుగా సందేశాలను సేకరించడం ద్వారా ఓటు హక్కుల పరిరక్షణకు క్షేత్రస్థాయిలో మద్దతును కూడగట్టడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ "ఓటు హక్కు పౌరుడి గొంతుక. ఆ ఓటును కాపాడుకోవడం ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవడంతో సమానం. సంగారెడ్డి ప్రజలు ఈ కార్యక్రమం ద్వారా రాహుల్ గాంధీకి బలమైన సందేశాన్ని పంపించారు. ఓటు హక్కుల పరిరక్షణ కోసం ఆయన చేస్తున్న పోరాటంలో తామంతా భాగస్వాములమని చాటిచెప్పారు. ఇది ఒక్క నాయకుడి పోరాటం కాదు.. ప్రతి పౌరుడి ప్రజాస్వామ్య హక్కును కాపాడుకునేందుకు సాగుతున్న సమష్టి పోరాటం." ఈ వినూత్న కార్యక్రమం ద్వారా రాహుల్ గాంధీ ఓటు హక్కుల పరిరక్షణ పోరాటానికి ప్రజల మద్దతును తెలియజేయడంతో పాటు, ప్రతి అర్హుడైన ఓటరు తన ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాల్సిన అవసరాన్ని జగ్గారెడ్డి గుర్తు చేశారు.తెలంగాణలో ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో 73 లక్షల ఓట్లను తొలగించారని, 92 లక్షల మంది ఓటర్లకు నోటీసులు ఇచ్చారని ఆరోపించారు. ఓట్ల చోరీ కారణంగానే బీజేపీ ఎంపీలు గెలుస్తున్నారని, వారి మద్దతుతో మోడీ ప్రధాని అవుతున్నారని విమర్శించారు. ఇదే పద్ధతిలో నాలుగోసారి ప్రధాని అయ్యేందుకు మోడీ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. మోడీ, జ్ఞానేశ్ కుమార్ కలిసి ప్రజల ఓట్లను చోరీ చేస్తున్నారని జగ్గారెడ్డి ఆరోపించారు. కొన్ని రాష్ట్రాల్లో అధికారంలోకి వచ్చేందుకు ఓట్లను దొంగిలించే కుట్రలు జరుగుతున్నాయని విమర్శించారు. దేశ పౌరుల హక్కులను, ముఖ్యంగా ఓటు హక్కును పరిరక్షించేందుకు రాహుల్ గాంధీ పోరాడుతున్నారని పేర్కొన్నారు. జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేసే వరకు పోరాటం ఆపబోనని రాహుల్ గాంధీ ప్రకటించారని జగ్గారెడ్డి తెలిపారు. రాహుల్ గాంధీ తన కుటుంబ సభ్యులతో కలిసి ఢిల్లీ వీధుల్లో ఆందోళనలు







చేస్తున్నారని, ఓటు హక్కు పరిరక్షణ అంశంపై రాష్ట్రపతిని కలవనున్నారని చెప్పారు. ఆయన పోరాటానికి సంఘీభావంగా సంగారెడ్డిలో నిరసన కొనసాగిస్తామని స్పష్టం చేశారు. "జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి.. ప్రజల ఓటు హక్కును కాపాడాలి" అని డిమాండ్ చేశారు.

సంగారెడ్డి జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్ ఐపీఎస్ గారికి జన్మదిన శుభాకాంక్షలు

జహీరాబాద్: వార్తా దీపిక న్యూస్ :

సంగారెడ్డి జిల్లా ఎస్పీ శ్రీ పారితోష్ పంకజ్ ఐపీఎస్ గారి జన్మదినాన్ని పురస్కరించుకుని, జహీరాబాద్ ఎస్‌డీపీఓ సైదా నాయక్ గారితో పాటు పోలీసు అధికారులు ఆయనను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ సీఐ రవికుమార్, ఎస్ఐ లవ్ కుమార్, జహీరాబాద్ రూరల్ సీఐ నర్సింలు, జహీరాబాద్ రూరల్ ఎస్ఐ రాజేందర్ రెడ్డి, ఝరాసంగం ఎస్ఐ క్రాంతి పటేల్, చిరాగ్‌పల్లి ఎస్ఐ వినయ్ కుమార్ తదితరులు పాల్గొని ఎస్పీ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ పారితోష్ పంకజ్ ఐపీఎస్ గారు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పోలీసు అధికారులు ఆకాంక్షించారు



విద్యుత్ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి: పరమేశ్వర పాటిల్

బీఆర్ ఆర్ పార్టీ మండల యువ నాయకుడు పి యం ఆర్ పాటిల్

జహీరాబాద్: వార్తా దీపిక న్యూస్ :

నియోజకవర్గం పరిధిలో రైతులు ముఖ్యంగా ఝరసంఘం మండలం లో అనేక సమస్యలను ఎదుర్కొంటున్నా రనిమండల బిఆర్ఎస్ పార్టీయువనా యకులు మాజీ సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్ పేర్కొన్నారు. ప్రస్తుతం రైతులకు వ్యవసాయానికి అవసరమైన సమయంలో విద్యుత్ సరఫరాలో లో -వోల్టేజ్ సమస్య తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందని అలాగే త్రీ ఫేజ్ కరెంట్ కనీసం ఆరు గంటలు కూడా సరిగ్గా వదలడం లేదని ఆయన పేర్కొన్నారు దీంతో వ్యవసాయ మోటార్లు సక్రమంగా పనిచేయక రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అదేవిధంగా ఈ సీజన్‌లో సరైన సమయంలో వర్షాలు పడకపోవడంతో పంటల సాగు, ఎదుగుదలపై ప్రతికూల ప్రభావం పడుతోందని ఈసందర్భంగా పరమేశ్వర్ పాటిల్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు వర్షాభావ పరిస్థితులతో ఇప్పటికే రైతులు ఆందోళనలో ఉన్నారని, మరోవైపు విద్యుత్ సమస్యలు వారి ఇబ్బందులను మరింత పెంచుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ అధికారులు గ్రామాల్లో పర్యటించి రైతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవాలని లో - వోల్టేజ్ సమస్యను వెంటనే పరిష్కరించి రైతులకు అవసరమైన నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించాలని ఆయన డిమాండ్ చేశారు. పంటలు సరిగా పండక నష్టపోయే రైతులను ప్రభుత్వం గుర్తించి, తగిన విధంగా ఆదుకోవాలని కోరారు. రైతులకు అవసరమైన విద్యుత్, సాగునీరు, వర్షాభావ పరిస్థితులకు సంబంధించిన సహాయక చర్యలను వేగంగా చేపట్టి, రైతులకు భరోసా కల్పించాలని పరమేశ్వర్ పాటిల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు



నూతన (GV)జి.వి.మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నా

మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ ఇంచార్జ్ డా॥ఏ.చంద్రశేఖర్ గారు

జహీరాబాద్ :వార్తా దీపిక న్యూస్ :

జహీరాబాద్ పట్టణంలోని మెయిన్ రోడ్డులో నూతనంగా ప్రారంభమైన జి.వి. మాల్ (GV Mall) ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు,జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ డా॥ఏ.చంద్రశేఖర్ గారు పాల్గొని,మాల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, జహీరాబాద్ పట్టణం వ్యాపార, వాణిజ్య రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. మహిళలు, పురుషులు, పిల్లల కోసం విభిన్న రకాల వస్త్రాలు, ఆధునిక ఫ్యాషన్ దుస్తులతో అందుబాటులోకి వచ్చిన జి.వి. మాల్ పట్టణ ప్రజలకు మరింత సౌకర్యవంతమైన షాపింగ్ అనుభవాన్ని అందించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్మెన్ యూనుస్ గారు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆర్షద్ అలీ గారు, మాజీ వైస్ చైర్మన్ ఖాజా గారు, కౌన్సిలర్లు జమీలోద్దీన్ గారు, మహేష్ కుమార్ గారు,మాజీ ఎంపీటీసీ అశోక్ కుమార్ గారు, కాంగ్రెస్ నాయకులు గౌస్ గారు తదితరులు పాల్గొన్నారు..





ఇసుక లారీల అతివేగంపై కఠిన చర్యలు తప్పవు

- ములుగు ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్

వార్తా దీపిక న్యూస్ ములుగు ప్రతినిధి:



ములుగు జిల్లాలో ఇసుక లారీల అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్, అక్రమ పార్కింగ్ పై పోలీస్ శాఖ ఉక్కుపాదం మోపనుంది. ప్రజల ప్రాణ భద్రతకు విఘాతం కలిగించేలా వాహనాలు నడిపితే, ట్రాఫిక్ కు అంతరాయం కలిగించేలా లారీలను నిలిపితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్ హెచ్చరించారు.వేగ నియంత్రణ తప్పనిసరి: ఇసుక లారీ డ్రైవర్లు నిర్దేశిత వేగ పరిమితులు తప్పనిసరిగా పాటిం చాలి. ముఖ్యంగా జనావాస ప్రాంతాలు, విద్యాసంస్థలు, రద్దీ కూడళ్ల వద్ద అత్యంత అప్రమత్తంగా నడపాలని ఆదేశించారు. అక్రమ పార్కింగ్ పై కొరడా: రహదారులు, ప్రధాన కూడళ్ల వద్ద ఇతర వాహనాలకు ఆటంకం కలిగించేలా లారీలను నిలపరాదని, నిర్దిష్ట పార్కింగ్ ప్రదేశాల్లోనే నిలపాలని స్పష్టం చేశారు.యజమానులదే బాధ్యత: డ్రైవర్లు నిబంధనలు ఉల్లంఘిస్తే డ్రైవర్లతో పాటు వాహన యజమానులను కూడా బాధ్యులను చేస్తామని, అవసరమైతే వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. యజమానులు తమ డ్రైవర్లకు భద్రతా నిబంధనలపై స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని సూచించారు.డ్రంక్ అండ్ డ్రైవ్ పై స్పెషల్ డ్రైవ్: ములుగు జిల్లాలోకి వచ్చి వెళ్లే ప్రతి లారీని తనిఖీ చేస్తామని, తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని, మీ నిర్లక్ష్యం వేరొకరి ప్రాణాలకు అపాయం కలిగించవద్దని హెచ్చరించారు.ప్రజల భాగస్వామ్యం: రోడ్డు ప్రమాదాల నియంత్రణలో పోలీసులతో పాటు ప్రజలకు కూడా సమిష్టి బాధ్యత ఉందని ఎస్పీ పేర్కొన్నారు. ఎవరైనా తాగి డ్రైవింగ్ చేస్తున్నా, నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతున్నా వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని కోరారు. అలాంటి వారిపై వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు.ప్రజలు సురక్షితంగా ఇంటికి చేరడమే పోలీసుల అంతిమ లక్ష్యమని, రహదారి భద్రత, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ప్రమాదాల నివారణకు అందరూ సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

బండి సంజయ్ భవానీ దీక్ష షురూ

ఈరోజు ఉదయం మహాశక్తి ఆలయంలో మాలాధారణ

11 రోజులపాటు దీక్షలో కొనసాగనున్న కేంద్ర మంత్రి

దసరా వరకు ఆలయంలో అమ్మవారి సేవలోనే తరించనున్న బండి సంజయ్

భవానీ మలాధారణ భక్తులతో సందడిగా మారిని మహాశక్తి ఆలయం

ఎల్లుండి నుండి ఆలయంలో అంగరంగ వైభవంగా నవరాత్రి ఉత్సవాలు ఆరంభం

ఆలయంలోనే ఉంటూ నవరాత్రి ఉత్సవాలను స్వయంగా పర్యవేక్షిస్తున్న కేంద్ర మంత్రి

కరీంనగర్ అక్టోబర్ 09 వార్తా దీపిక న్యూస్

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ భవానీ దీక్ష చేపట్టారు. ఈరోజు ఉదయం 10 గంటలకు కరీంనగర్ లోని శ్రీ మహాశక్తి అమ్మవారి ఆలయంలో వేద పండితుల ఆశీర్వచనాల మధ్య మాలాధారణ గావించి ఎర్రని వస్త్రాలు ధరించి అమ్మవారి దీక్ష చేపట్టారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈరోజు నుండి 11 రోజుల పాటు బండి సంజయ్ దీక్షలో కొనసాగనున్నారు. ఈ 11 రోజులు పూర్తిగా ఆలయంలోనే ఉంటూ అమ్మవారి సేవలో తరించనున్నారు. వివిధ సమస్యల నిమిత్తం కేంద్ర మంత్రిని కలిసేందుకు వచ్చే వారందరినీ ఆలయ ఆవరణలోనే కలుసుకుంటారు. అందుకోసం ప్రత్యేకంగా ఒక టెంట్ ఏర్పాటు చేశారు. మరోవైపు దసరా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని శ్రీ మహాశక్తి ఆలయాన్ని అందంగా ముస్తాబు చేశారు. ఆలయ పరిసరాలన్నింటినీ దీప కాంతులతో నింపేశారు. ఆలయ ఆవరణలో ప్రత్యేక నిర్వహించనున్న ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈనెల 11 నుండి మహాశక్తి అమ్మవారు రోజుకో పూజ అందుకోనున్నారు. భారీ ఏర్పాట్ల నేపత్యంలో ఉమ్మడి కరీంనగర్ సహా వివిధ జిల్లాల ప్రజల అడుగులన్నీ కరీంనగర్ లోని మహాశక్తి అమ్మవారి ఆలయం వైపే పడుతున్నాయి. ఈరోజు శుక్రవారం కావడంతో భవానీ దీక్షాధారులు, భక్తులతో శ్రీ మహాశక్తి అమ్మవారి ఆలయం సందడిగా మారింది. దసరా నవరాత్రి ఉత్సవాల నిర్వహణలో కర్త, కర్మ, క్రియలా అన్నీ తానై వ్యవహరిస్తూ భక్తులకు ఏ చిన్న ఇబ్బంది లేకుండా అమ్మవార్లను ప్రశాంతమైన వాతావరణంలో మనస్ఫూర్తిగా దర్శించుకునేలా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సకల సౌకర్యాలు కల్పించారు. అంతే కాకుండా భవానీ మాలాధారణ చేసిన దీక్షాపరులకు భోజన, పూజా



వసతులను కల్పించారు. దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవార్లను దర్శించుకునే భక్తులందరికీ ఉచితంగా ప్రసాదాలను అందజేయనున్నారు. భవానీ మాలాధారులుసహా అమ్మవారిని దర్శించుకునే ప్రతి ఒక్కరికీ అల్పాహారంతోపాటు మధ్యాహ్న భోజన సౌకర్యాలను కల్పిస్తున్నారు. ప్రతిరోజు 5 నుండి 10 వేల మంది భక్తులకు భోజన, అల్పాహారాలను అందజేసేలా ఆలయ నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు. 16 ఏళ్ల క్రితం శ్రీమహాశక్తి ఆలయం ప్రతిష్టించారు. తొలిరోజుల్లో బండి సంజయ్ కుమార్ కుటుంబ సభ్యులతోపాలు కొద్ది మంది మాత్రమే నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భవానీ మాలను ధరించి దీక్ష తీసుకునే వారు. ఈ 16 ఏళ్లలో ఊహించని రీతిలో భవానీ దీక్షాపరుల సంఖ్య ఎక్కువైంది. గత రెండేళ్లలో దుర్గామాల వేసుకునే యువకుల సంఖ్య వేలల్లో ఉంది. అమ్మవారికి ఇష్టమైన ఎరుపు రంగు వస్త్రాలతో దీక్ష ధరించి అమ్మవారిని కొలుస్తున్నారు. దుర్గామాత దీక్షాపరులతో ఈ పుణ్యక్షేత్రం దసరా నవరాత్రి ఉత్సవాల్లో సందడిగా మారబోతోంది. 108 రోజుల దీక్ష మండల దీక్ష నవరాత్రి దీక్ష ఎన్ని రోజులు దీక్ష చేసినా లక్ష్యం ఒక్కటే అమ్మవారి ఆశీస్సులు పొందాలి అమ్మను నమ్ముకుని ముందుకు సాగాలి. అన్నదే భక్తుల సంకల్పంగా మారింది.